నజరేయుడైన యేసు నామమున నడవమన్నాడు, వాడు శరీర, ఆత్మీయ స్వస్థత పొందాడు. వాడి సాక్ష్యం ద్వారా 5000 పురుషులు ప్రభువు వైపు నడిపింపబడినారు.

ఈనాడు ఎలా ఉన్నాము క్రీస్తు వార్తపట్ల? అశ్రద్ద చూపిస్తే అనేకులు నరకమునకు వెళ్తారు కాని, నీవు శ్రద్ధ చూపిస్తే అనేకులు పరలోక రాజ్యము చేరుతారు. యేసుక్రీస్తు నీపట్ల శ్రద్ద చూపి ప్రాణ త్యాగము చేసి నిన్ను రక్షించి స్వీకరించి పరలోకరాజ్య నివాసిగా చేసాడు. ఈ దినము ఆయన నీవైపు చూస్తున్నాడు. పేతురు యోహానుల వలె నీవు నేను సహకారము అందిస్తున్నామా? ఎంతకాలం అశ్రద్దగా ఉంటావు?

## IEM యూత్ కన్వెన్షన్ రిపోర్ట్

అక్టోబర్ 12 నుండి 15వ తారీఖు వరకు వైజాక్ లో జరిగిన IEM యూత్ కన్వెన్షన్ కి సంఘము నుండి 45 మంది యవనస్తులు పాలుపొందినారు. 10వ తారీఖున హైదరాబాదు నుండి బయలుదేరాము. 11వ తారీఖున అరకు ప్రాంతమును దర్శించాము. 12వ తారీఖు నుండి 14ఫ తారీఖు రాత్రి వరకు కన్వెన్షన్ లో పాలుపొందాము.

ఉదయం రెవ. రాజా సింగ్ గారు బైబిల్ స్టడి తీసుకున్నారు, మేమెంతగానో బలపరచబడినాము. సాయంత్రం రెవ. జెన్ని క్రిష్టఫర్ గారు చెప్పిన వాక్యం ద్వారా యవనస్తులు ప్రోత్సహించబడినారు. మిషనరీ జీవిత చరిత్రలద్వారా, సాక్ష్యముల ద్వారా మిషన్ ఫీల్డ్ మరియు నశించు ఆత్మల రక్షణ యొక్క ప్రాముఖ్యత అర్థమైయింది.

ఆరుగురు యవనస్తులు ప్రభు పరిచర్యకు సమర్పించుకున్నారు. మన యూత్ క్విజ్ లో రెండవ బహుమతి గెలిచారు. అంతమాత్రమేకాకుండా ఈ ప్రయాణమంతటిలో దేవుడు ఇచ్చిన కాపుదలను బట్టి వందనాలు చెల్లిస్తున్నాను. IEM యూత్ కన్వెన్షన్ లో పాలుపొందడం గొప్ప ధన్యతగా భావిస్తున్నాను. మేము ఎంతగానో ప్రోత్సహించబడి ఆశీర్వదించబడినాము. ఇంతటి మంచి అవకాశం కల్పించిన ఆత్మీయ తండ్రికి వందనాలు చెల్లిస్తున్నాను. - సహో. రాణి.

- 27వ తారీఖున వరల్డ్ సండే స్కూల్ డే .
- 3 వ ఆదివారం సండే స్కూల్ పిల్లలు రక్షణ T.V. లో ప్రత్యక్ష ప్రసారం (Live) ఇస్తున్నారు ప్రార్థించండి.
- మెన్స్ ఫెలోషిప్ సహో. ఇశ్రాయేల్ కుటుంబం తరపున సంఘములో జరుగును. ప్రార్థించండి పాల్గొనండి.

**గమనిక : సీయోను సంఘ పరిచర్య ద్వారా లేదా సీయోను సందేశము ద్వారా మీరు బలపరచబడిన వ్యక్తిగత సాక్ష్యములు ఉంటే సీయోను సందేశములో ముద్రించుటకు కాగితము మీద వ్రాసి కాపరి గారికి అందజేయగలరు. ముద్రించుటలో తుది నిర్ణయం కాపరి గారిదే అని గమనించగలరు.**

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజెషన్ బాక్స్ లో వేయగలరు...**




# సీయోను సందేశం

ZION

**ఆధ్యాత్మిక సంఘ మాస పత్రిక**

**నవంబర్- 2016** **సంపుటి : 2 సంచిక : 11**


**2016 సంఘ వాగ్దానము**

**అందుకు—నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను - 2 కొరింధి 12:9**

**And he said unto me, My grace is sufficient for thee: for my strength is made perfect in weakness.**

- 2 Cor 12:9

**సంఘ కాపరి లేఖ:**

పవిత్రుడు, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగ ఉన్నవాడును, ఆకాశమండలముకంటె మిక్కిలి హెచ్చైయినవాడునైన గొప్ప ప్రధాన యాజకుడైన యేసుక్రీస్తు నామమున మీ అందరికి ప్రభువు పేరట వందనములు. ప్రభువు కృపాకనికరములు ఎల్లప్పుడు మీకు తోడుగా ఉండును గాక!

“కాబట్టి ఇశ్రాయేలు, నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయన మార్గములన్నిటిలో నడచుచు, ఆయనను ప్రేమించి, నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణాత్మతోను సేవించి, నీ మేలు కొరకు నేడు నేను నీకాజ్ఞాపించు యెహోవా ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడచుకొందునను మాట కాక నీ దేవుడైన యెహోవా నిన్ను మరి ఏమి అడుగుచున్నాడు? చూడుము, ఆకాశము మహాకాశము, భూమియు అందున్నదంతయు నీ దేవుడైన యెహోవాయే” ద్వితీ.కా 10: 12-15.

ఆనాడు మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు తెలియజేసిన దేవుడు, ఈనాడు లేఖనముల ద్వారా మనతో మాటలాడుచున్నాడు. మన రక్షకుడు మన దగ్గర నుండి వజ్రాలు, వైడూర్యాలు, ఆస్తులు, కిరీటం కోరుటలేదు. ఆయన కోరేది ఒకటే - ఆయన మార్గములో నడచుచు పైన చెప్పబడిన వాటిని పాటించాలి.

విశ్వాస వీరుల పట్టికలో మోషే గురించి చెప్పబడిన వాక్కులు, మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమును బట్టి “ ఐగుప్తు ధనముకంటె క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని , ... ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు. ఏలయనగా అతడు ప్రతి ఫలముగా కలుగబోవు బహుమానము మీద దృష్టి యుంచెను.

ప్రియ విశ్వాసులారా ! గడచిన పది మాసములలో నీవు ఎదురు చూస్తున్న విషయము కావచ్చు, ఆర్థిక సమస్యలు కావచ్చు, ఉద్యోగము లేదా మరి ఏదైన కావచ్చు, అది జరుగలేదని నిరుత్సాహములో ఉంటే వాటి నుండి విడిపించుటకు

గొప్ప ప్రధాన యాజకుడు మనకున్నాడు. ఆయన మన కోట దుర్గము సహాయకుడు. ఆకాశము మహాకాశము, భూమియు అందున్నదంతయు ఆయనదే. కలిగిన నిరుత్సాహము బట్టి ఆయన ఆజ్ఞలను పాటించుటలో నిర్లక్ష్యము జరిగి ఉంటే నేడే ప్రభువు వైపు చూడు, ఆయన నీ అవసరతలు తీర్చగల గొప్ప దేవుడు.

అక్టోబర్ మాసములో సహోదరీలు మహబూబ్ నగర్ లోవందనములు. అదేవిధముగ దాదాపు 40 మంది యవనస్తులు విశాఖపట్టణములో జరిగిన IEM స్త్రీల కన్వెన్షన్ లో  పాల్గొని ఆశీర్వదించబడినామని వారిచ్చిన సాక్ష్యములను బట్టి ప్రభువునకు వందనములు. అదేవిధముగ దాదాపు 40 మంది యవనస్తులు విశాఖపట్టణములో జరిగిన IEM యూత్ కన్వెన్షన్ లో  పాల్గొని ఆశీర్వదించబడినారని సంతోషిస్తున్నాను. క్విజ్ లో పాల్గొని రెండు తెలుగు రాష్ట్రములలో రెండవ బహుమతి పొందినవారిని అభినందిస్తున్నాము.

సంఘ పరిచర్యలో మీరందరు అందిస్తున్న ప్రార్ధన, ఆర్ధిక సహకారమును బట్టి మిమ్ములను అభినందిస్తు, పరిశుద్ధుడైన దేవుడు  మిమ్ములను మీ కుటుంబాలను బహుగా దీవించాలని ఆశిస్తున్న మీ కాపరి...

- రెవ. జాన్ పాల్ రెడ్డిపోగు.

## IEM స్త్రీల సదస్సు రిపోర్ట్

అక్టోబర్ 6,7,8 తారీఖులలో  మహబూబ్ నగర్ లో జరిగిన IEM స్త్రీల సదస్సుకు సంఘం నుండి 15 మంది స్త్రీలు పాల్గొన్నాము. అందరు వాక్యం ద్వారా చాలా ప్రోత్సహించబడినాము. ముఖ్యముగ మిషనరీ సాక్ష్యముల ద్వారా సవాలు చేయబడి అందరం మరి ఎక్కువగా ప్రార్ధించడానికి  మరింత ఆర్ధిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు, తీర్మానించుకున్నారు. దేవునికి మహిమ కలుగునుగాక. - సహో. హెప్సిబా పరదేశి.

**సాక్ష్యము:**

జాన్ పాల్ గారి ప్రోత్సాహం వలన IEM యూత్ కన్వెన్షన్ కి వెల్లగలిగినాను. అన్ని మీటింగ్స్ లో పాలుపొందాను. ప్రతి మెసేజ్ అద్భుతముగ ఉన్నది. 'పేరు తన్ని మీదకు ఫలించుడి' ఈ టాపిక్ నన్ను ఎంతగానో బలపరిచింది. నాకు వీలైనంత వరకు దేవుని పరిచర్య చెయ్యాలని తీర్మానం తీసుకున్నాను.

ఇతరులను రక్షణలోనికి నడిపించుట కొరకే  కష్టాలు శ్రమలను  దేవుడు అనుమతిస్తాడని తెలుసుకున్నాను. జెన్ని అన్న చెప్పిన పర్సనాలిటీ డెవలప్మెంట్ చాలా బాగుంది. అందరం కలిసి అరకు వెళ్ళడం, బీచ్ లో ఒక కుటుంబములాగా గడపడం చాలా సంతోషానిచింది. మన యవనస్తులు పాటలు పాడుటలో పాలుపొంది మంచి పేరు తెచ్చారు. ఇదొక అద్భుత ప్రయాణం.

- సహో. డానియెల్



# అశ్రద్ధ / NEGLECT

ఆది నుండి దేవుని కోరిక లేదా ఆకాంక్ష. తన స్వరూపములో చేయబడిన మానవునికి శ్రేష్టమైనది ఇవ్వాలని ఆశించాడు ఇచ్చాడు. కాని, మానవుడు దేవుని పట్ల అశ్రద్ధ చూపాడు. ఆయన నిన్నా నేడు ఏకరీతిగ ఉన్న దేవుడనని సెలవిచ్చాడు. 1 సమూయేలు 8:7,8 - అందుకు యెహోవా సమూయేలునకు సెలవిచ్చినదేమనగా - జనులు నీతో చెప్పిన మాటలన్నిటి ప్రకారము జరిగింపుము; వారు నిన్ను విసర్జింపలేదుగాని తమ్మును ఎలకుండ నన్నే విసర్జించియున్నారు. వారు నన్ను విసర్జించి, ఇతర దేవతలను పూజించి, నేను ఐగుప్తులోనుండి వారిని రప్పించిన నాటి నుండి నేటివరకు తాము చేయుచువచ్చిన కార్యములన్నిటి ప్రకారముగా వారు నీయెడల జరిగించుచున్నారు; వారు చెప్పిన మాటలను అంగీకరించుము.

యెషయా 1:2 - నేను పిల్లలను పెంచి గొప్ప వారినిగా చేసితిని వారు నా మీద తిరుగబడియున్నారు. మనము ఆయన పట్ల అశ్రద్ధగా ఉన్నా దేవుడు మనపట్ల అధిక శ్రద్ధ కలిగి మనపట్ల తన ప్రేమను వెళ్ళబుచ్చాడు. యోహాను 3:16 - దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా తన అద్వితీయ కుమారుని యందు విశ్వాసముంచు  ప్రతివాడు  నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. గలతీ 4:7 - కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు.

అపో.కా. 3:1-10 భాగములో చిన్న వయస్సు నుండి అనగా పుట్టినప్పటి నుండి అశ్రద్ధ చేయబడిన కుంటివాడైన మనుష్యుని చూస్తున్నాము. వాని పేరు వాడి తలిదండ్రులెవరో బైబిల్ లో లిఖింపబడలేదు కాని, 2000 సంవత్సరముల క్రితం జరిగిన సంఘటన బైబిల్ లో వ్రాయబడినది. ఆ కుంటివాడు భిక్షమడుగుకొనుటకు కొందరు వానిని ప్రతిదినము శృంగారమను దేవాలయము ద్వారము దగ్గరకు తీసుకొని వెళ్ళుటకు శ్రద్ధ చూపారు కాని, వాని శరీర  స్వస్థత గురించిగాని ఆత్మీయ స్వస్థత గురించి శ్రద్ధ చూపలేదు.

రెండవది ప్రతిదినము దేవాలయములోనికి వెళ్ళు వారు వానికి ద్రవ్యము ఇచ్చుటలో శ్రద్ధ చూపారు కాని, వాని శరీర స్వస్థత, ఆత్మీయ స్వస్థత గురించి శ్రద్ధ చూపలేదు.

మూడవది, పేతురు యోహానులు ప్రార్ధన నిమిత్తము దేవాలయమునకు ఎక్కి వెళ్ళుచుండగా వాడు భిక్షమడుగగా పేతురు యోహానులు మా తట్టు చూడమనిరి. వాడు వారి యొద్ద ఏమైన దొరకునని వారియందు లక్ష్యముంచెను.

ప్రియ విశ్వాసులారా! ఆ కుంటివాడు శరీర ఆహారము కొరకు ఎదురు చూస్తున్నాడు. ఎవరూ వాని స్వస్థత గురించి వాని ఆత్మీయ స్వస్థత  గురించి శ్రద్ధ చూపలేదు. పేతురు నాకు కలిగినది నీకిచ్చుచున్నాను అన్నాడు. పేతురు తనకు కలిగినది ఇవ్వడానికి ఇష్టపడినాడు. పేతురువలె నీవు పొందిన రక్షణ, ఆత్మీయ స్వస్థత గురించి ఇతరులకు పంచిపెడుతున్నావా?  పేతురు ఇచ్చుటకు సిద్దపడ్డాడు,

**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ వ్రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి వ్రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును.

జవాబులు వాక్యమంత వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 22**

కీర్తనలు 73 నుండి 150 అధ్యాయములు

1. ఎందుకని పశువులు, పక్షులు, జంతువులు, జలచరములు కలతపడుచున్నవి?
2. ఎన్ని మేలులు ఈ అధ్యాయములలో ఉన్నవి?
3. వాక్యం చేసే 5 కార్యములు వ్రాయండి.
4. ధన్యులము ఎప్పుడు అవుతామో 5 సందర్భములను వ్రాయండి.
5. యేరూషలేమునకు క్షేమము కలుగుట ఎప్పుడు చూస్తాము?
6. ఎవరి చేతిలో రెండంచులుగల ఖడ్గమున్నది?
7. దేవుని మందిరమునకు అనుకూలమైనది ఏది?
8. ఏ మందిరమును దేవుడు విడిచిపెట్టెను?
9. సీయోను కీర్తనలు ఎవరు వినాలనుకున్నారు?
10. బైబిలంతటిలో మధ్య వచనం ఎక్కడ ఉన్నది?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 21 సమాధానములు:** 1. నమ్మికయుంచుట ద్వారా 2. యెహోవా నీ సన్నిధి నేను వెదకెదను అని 3. భయభక్తులు గలవారికి 4. దేవుని మరచువారు 5. ఆయన నా కుడిపార్శ్వమందు ఉన్నాడు గనుక 6. ఆయనను వెదకినప్పుడు 7. దుష్క్రియలు చేయువారికి 8. దురభిమాన పాపము నన్ను ఏలనియ్యకము 9. నిర్దోషత్వము 10. నీతి,నిర్దోషత్వము

**క్విజ్ 21 సరియైన సమాధానములు వ్రాసినవారు -** 1. Y.Mary Prasad 2. B. Prashathi 3. Vijaya Prasad 4. Jyothi Swaraj 5. Rebecca Issac 6. Y. Martha 7. K. Madhavi 8. V.A. Charlotte 9. V. Ruth 10. Jyothi Christopher 11. Vijaya Daniel



# మీ ప్రవర్తన గూర్చి ఆలోచించుకొనుడి

దేవుని మందిరము పాడైయుండగా సరంబి వేసిన ఇళ్ళలో ఉన్న తన ప్రజలతో దేవుడు పలికిన మాట ఇది. మీ ప్రవర్తన గూర్చి ఆలోచించుకొనుడి హగ్గయి 1:5,7. హగ్గయి ద్వారా దేవుడు రెండు సార్లు ఈ మాటను పలుకుతున్నాడు. దేవుని మందిరమును నిర్లక్ష్యం చేయుట ద్వారా ప్రజలకు ఎదురైన పరిస్థితులు హగ్గయి 1:6లో స్పష్టముగ కనిపిస్తుంది. మీరు విస్తారముగా విత్తినను మీకు కొంచమే పండెను, మీరు భోజనము చేయుచున్నను ఆకలి తీరకయున్నది, పానము చేయుచున్నను దాహము తీరకయున్నది,...పనివారు కష్టము చేసి జీతము సంపాదించినను జీతము చిరిగిన సంచిలో వేసినట్టుగా ఉన్నది. వారి కష్టములకు కారణం దేవుని మందిరం పాడైయుండగ వారు తమ ఇండ్లను కట్టుకొనుట వలననే (వ9). ఇటువంటి పరిస్థితిలో దేవుడు తన ప్రజలకు ఇచ్చిన సలహ్ - పర్వతములు ఎక్కి మ్రాను తీసుకొని మందిరమును కట్టించిన యెడల దేవుడు సంతోషిస్తానని సెలవిచ్చాడు (వ8).

ప్రియ విశ్వాసులారా! ఈ దినములలో మనకు ఎదురైయ్యే కష్టములకు కారణం కూడా ఇదే. ఎంత సంపాదించిన అవసరములు తీరడంలేదు. ఎన్ని ఉన్నా సంతోషం సమాధానం లేదు. సమస్య వెంబడి సమస్య, కష్టం వెనుక కష్టంతో అనేక కుటుంబాలు నలిగిపోతున్నాయి. 1 కోరింథి 3:16,17 లో మనము దేవుని ఆలయమని వాక్యం సెలవిస్తుంది. ఆ ఆలయం పరిశుద్ధమైనదని కూడ సెలవిస్తుంది. అనేకులు ఈ ఆలయమును పాడుచేసుకుంటున్నారు. ఎన్నటెన్నటికి పరిశుద్ధతయే నీ మందిరమునకు అనుకూలమని కీర్తన 93:5 సెలవిస్తుంది. అనేకులు పరిశుద్ధ జీవితం లేకుండా, మేము బాగానేయున్నామనే బ్రమలో బ్రతికేస్తున్నారు. పరిశుద్ధత లేకపోతే దేవునికి సంతోషముండదు. పరిశుద్ధత లేకపోతే మనకు సమృద్ధి, పరిపూర్ణత ఉండదు.

ఒకవేళ అటువంటి పరిస్థితిలో ఉంటే - పర్వతములెక్కి మ్రానును తీసుకొని రమ్మని వాక్యం సెలవిస్తుంది. పర్వతములెక్కడమంటే ఎత్తైన స్థలం, ఏకాంత స్థలం అనగా ప్రార్ధన స్థలం. మ్రాను అంటే ఆధారమైనది అనగా వాక్యం లేదా దేవుని మాట.

పరిశుద్ధత అనేది క్రైస్తవ జీవితమునకు ప్రాముఖ్యమైనది. సంఖ్యా. కాం. 35:34 - మీరు నివశించు దేశమును అపవిత్రపరచకూడదు. అందులో నేను మీ మధ్య నివశించుచున్నాను. ఎలీయా కొండమీద ప్రార్థించేవాడు అక్కడ దేవుని స్వరం వినేవాడు. మోషే కొండమీడనే దేవుని స్వరం విన్నాడు. యేసు ప్రభువు కూడ కొండమీదనే దేవునితో మాట్లాడేవాడు. ఆ కొండమీదనే రూపాంతరం చెందాడు.

ఎదురవుతున్న క్లిష్టమైన పరిస్థితుల నుండి విజయం సాధించాలంటే క్రైస్తవుడు ప్రతి రోజు పర్వతములెక్కి మ్రాను తెసుకొని రావాలి. అనగా ప్రార్ధన చేసి, దేవుని స్వరం వినాలి. ఇవి లేకపోతే మందిరం ( మన హృదయం) పరిశుద్ధముగ ఉండదు. అందుకే దేవుడు ఆనాడు రెండు సార్లు హెచ్చరించాడు - మీ ప్రవర్తన గూర్చి ఆలోచించుకొనుడని. ఈనాడు ఎలా ఉంది మన వ్యక్తిగత ప్రవర్తన...?